


# ఇశ్రాయేలీయులను సమకూర్చుటలో సహోదరీలు పాల్గొనుట

**అధ్యక్షులు రస్సెల్ ఎమ్. నెల్సన్ చేత**

*సంఘము యొక్క స్త్రీలైన మీకు చెదిరిపోయిన ఇశ్రాయేలీయులను సమకూర్చుటలో సహాయము చేయుట ద్వారా భవిష్యత్తును ప్రభావితం చేయమని నేను ప్రవచనాత్మక మనవి చేస్తున్నాను.*



నా ప్రియమైన, ప్రశస్తమైన సహోదరీలారా, మీతో ఉండుట అద్భుతమైనది. మీ గురించి, మీరు దీవించబడిన దైవికమైన సామర్థ్యమును గూర్చి నేను ఏవిధంగా భావిస్తున్నానో బహుశా ఇటీవల కలిగిన అనుభవము మీకు ఒక ఆలోచనను ఇచ్చును.

ఒకరోజు దక్షిణ అమెరికాలో ఒక సమూహముతో మాట్లాడుతూ, నా అంశము గురించి నేను చాలా ఉత్తేజితుడనై, ఒక ముఖ్యమైన క్షణములో, “10 పిల్లలకు తల్లిగా నేను దానిని చెప్పగలను. . .” అని చెప్పాను.” తరువాత నా సందేశమును ముగించుట కొనసాగించాను.

తల్లి అనే మాటను నేను చెప్పానని నేను గమనించలేదు. నా అనువాదకుడు, నేను పొరపాటున మాట్లాడానేమో అనుకొని, తల్లికి బదులుగా తండ్రి అని మార్చి చెప్పాడు, కాబట్టి సమూహానికి నాకు నేను తల్లిగా ప్రస్తావించుట ఎప్పటికి తెలియదు. కాని నా భార్య వెండీ దానిని విన్నది మరియు నా ప్రమేయము లేకుండా చెప్పబడిన పొరపాటుకు ఆనందించెను.

ఆ క్షణములో, కేవలం ఒక తల్లి మాత్రమే తీసుకొనిరాగల మార్పును – లోకంలో తీసుకొనిరావాలని నా హృదయంలోని లోతైన ఆపేక్ష---నా హృదయంలో నుండి గొప్ప భావావేశంతో వ్యక్తమయ్యింది. నా జీవిత కాలమందు, నేనెందుకు వైద్యుడు అగుటకు ఎంచుకొన్నానని నేను అడగబడిన ప్రతిసారి, నా సమాధానము ఎల్లప్పుడు ఒకటే: “నేను తల్లిగా ఉండుటకు ఎన్నుకోలేక పోయినందుకు.”

దయచేసి గమనించండి, తల్లి, అనే పదమును నేను ఎప్పుడు ఉపయోగించినా, ఈ జీవితంలో పిల్లలను కనిన లేదా దత్తత తీసుకొనిన స్త్రీల గురించి మాత్రమే నేను మాట్లాడుట లేదు. మన పరలోక తల్లిదండ్రుల యొక్క పెద్దవారైన కుమార్తెలు అందరి గురించి నేను

మాట్లాడుచున్నాను. ప్రతీ స్త్రీ తన నిత్య దైవిక గమ్యము ద్వారా ఒక తల్లియై యున్నది.

కాబట్టి ఈ రాత్రి, 10 మంది పిల్లలకు—తొమ్మిదిమంది కుమార్తెలు, ఒక కుమారునికి తండ్రిగా, మరియు సంఘ అధ్యక్షునిగా, మీ గురించి---మీరెవరో, మీరు చేయగల సమస్త మేలు గురించి నేనెంత లోతైన భావన కలిగియున్నానో మీరు గ్రహిస్తారని నేను ప్రార్థిస్తున్నాను. నీతిమంతురాలైన స్త్రీ చెయ్యగలిగినది ఎవ్వరూ చెయ్యలేరు. ఒక తల్లి యొక్క ప్రభావమును ఎవ్వరూ అనుకరించలేరు.

పురుషులు తరచుగా పరలోక తండ్రి మరియు రక్షకుని ప్రేమను ఇతరులకు తెలియజేయగలరు మరియు తెలియజేస్తారు. కాని స్త్రీలు దాని కొరకు ప్రత్యేక వరమును--దైవిక దీవెనను కలిగియున్నారు. ఎవరైన ఒకరు అతడు లేక ఆమెకు ఏది అవసరమో-ఎప్పుడు అవసరమో గ్రహించే సామర్థ్యమును మీరు కలిగియున్నారు. ఒకరి ఖచ్చితమైన అవసరత గడియలలో అతడు లేదా ఆమెను మీరు సమీపించగలరు, ఓదార్చగలరు, బోధించగలరు, బలపరచగలరు.

స్త్రీలు సంగతులను పురుషుల కంటే భిన్నముగా చూస్తారు, మరియు ఓహ్, మీ దృష్టికోణము మాకెంతో అవసరము! మీ స్వభావము *మొదట* ఇతరుల గురించి ఆలోచించుటకు, ఏ చర్యయైనా ఇతరుల యెడల ఎట్టి ప్రభావమును చూపించునో పరిగణించుటకు దారితీస్తుంది.

అధ్యక్షులు ఐరింగ్ సూచించినట్లుగా, మన మహిమగల తల్లి హవ్వ---మన పరలోక తండ్రి ప్రణాళికను గూర్చి తన అత్యంత ముఖ్యమైన అవగాహనతో "పతనము" అని మనం పిలిచే దానిని ఆరంభించెను. ఆమె తెలివైన, ధైర్యముగల ఎంపిక, దానిని సమర్థించాలనే ఆదాము యొక్క నిర్ణయము, దేవుని యొక్క సంతోషకర ప్రణాళికను ముందుకు తీసుకొని వెళ్లెను. వారు మనలో ప్రతి ఒక్కరము భూమిపైకి వచ్చుటకు, శరీరాన్ని పొందుటకు, మర్త్యత్వమునకు ముందు జీవితములో, మనము చేసినట్లుగా, ఇప్పుడు యేసు క్రీస్తు కొరకు నిలబడుటకు మనము ఎంపిక చేస్తామని రుజువు చేయుటకు మనలో ప్రతీఒక్కరికీ సాధ్యపరిచారు.

నా ప్రియమైన సహోదరీలారా, మీరు ప్రత్యేక ఆత్మీయ వరాలను మరియు సహజమైన ధోరణులను కలిగియున్నారు. మీ ఆత్మీయ వరాలను అర్థము చేసుకొనుటకు, మీరు ఇంతకు ముందెప్పుడు చెయ్యని విధంగా వాటిని పెంపొందించుటకు, ఉపయోగించుటకు, విస్తరించుటకు మీరు ప్రార్థించాలని ఈ రాత్రి నా సమస్త పూర్ణ హృదయపు నిరీక్షణతో నేను మిమ్మల్ని బలంగా ప్రోత్సహిస్తున్నాను. ఆవిధంగా చేసినప్పుడు, మీరు ఈ లోకాన్ని మారుస్తారు.

స్త్రీలుగా, మీరు ఇతరులను ప్రేరేపిస్తారు మరియు ఇతరులు అనుకరించుటకు యోగ్యమైన ప్రమాణమును ఏర్పరుస్తారు. మన గత సర్వసభ్య సమావేశములో చేయబడిన రెండు ప్రధానమైన ప్రకటనల యొక్క నేపథ్యమును నేను మీకు ఇస్తాను. వాటిలో ప్రతిదానికి నా ప్రియమైన సహోదరీలైన మీరు ముఖ్యమైనవారు.

మొదటిది, పరిచర్య చేయుట. పరిచర్య చేయుటకు అత్యున్నతమైన ప్రమాణము మన రక్షకుడైన యేసు క్రీస్తు. సాధారణంగా, పురుషులకంటే స్త్రీలు ఆ ప్రమాణమునకు ఎల్లప్పుడు దగ్గరగా ఉంటారు. మీరు నిజంగా పరిచర్య చేయుచున్నప్పుడు, ఒకరు రక్షకుని ప్రేమను మరింతగా అనుభూతి చెందేలా వారికి సహాయము చేయుటకు మీ భావాలను మీరు అనుసరిస్తారు. నీతిమంతులైన స్త్రీలలో పరిచర్య చెయ్యాలనే కోరిక స్వాభావికముగా ఉంటుంది. "ఈ రోజు నేనెవరికి సహాయము చెయ్యాలని కోరుచున్నారు?" అని ప్రార్థన చేసే స్త్రీలను నేను ఎరిగియున్నాను.

ఇతరులను సంరక్షించుటకు ఉన్నతమైన, పరిశుద్ధమైన మార్గము గురించి ఏప్రిల్ 2018లో చేసిన ప్రకటనకు ముందు, కొంతమంది పురుషుల ధోరణి ఏమిటంటే వారి నియమించబడిన గృహబోధన "చేయబడింది" టిక్‌మార్కు పెట్టి తరువాత చెయ్యవలసిన పనిని కొనసాగించుట.

కాని, మీరు దర్శించి బోధించుచున్న ఒక సహోదరికి సహాయము కావాలని మీరు గ్రహించినప్పుడు, మీరు వెంటనే మరియు నెలంతా స్పందించారు. కాబట్టి, ఏవిధంగా మీరు దర్శించి బోధించారో అది పరిచర్యకు పైకి హెచ్చించుటకు మమ్మల్ని ప్రేరేపించింది.

రెండవది, గత సర్వసభ్య సమావేశములో, మేము మెల్కీసెదెకు యాజకత్వ సమూహాలను కూడా పునర్నిర్మించాము. సంఘ పురుషులు వారి బాధ్యతలలో మరింత ప్రభావవంతముగా ఉండుటకు వారికి ఏవిధంగా సహాయపడాలని మేము ప్రార్థించినప్పుడు, ఉపశమన సమాజము యొక్క మాదిరిని మేము శ్రద్ధగా పరిగణించాము.

ఉపశమన సమాజములో, వివిధ వయస్సులలో, జీవిత దశలలో ఉన్న స్త్రీలు కలిసి సమావేశమవుతారు. జీవితము యొక్క ప్రతి దశ ప్రత్యేకమైన సవాళ్లను తెచ్చును, ఐనప్పటికి, మీరు ప్రతి ఆదివారము కలుసుకొని, అభివృద్ధి చెందుతూ, కలిసి సువార్తను బోధించుచు, లోకములో ముఖ్యమైన ప్రభావాన్ని కలిగియున్నారు.

ఇప్పుడు, మీ మాదిరిని అనుసరిస్తూ, మెల్కీసెదెకు యాజకత్వము కలిగినవారు పెద్దల కూటమి యొక్క సభ్యులు. ఈ పురుషులు 18 నుండి 98 (లేదా అంతకంటే ఎక్కువ) సంవత్సరాల మధ్యనున్న వయస్కులు, సమానముగా విస్తారమైన యాజకత్వము మరియు సంఘ

అనుభవాలు కలిగియున్నవారు. ఈ సహోదరులు ఇప్పుడు బలమైన సహోదర అనుబంధాలను సృష్టించగలరు, కలిసి నేర్చుకొంటారు, మరియు ఇతరులను మరింత శక్తివంతంగా దీవిస్తారు.

గత జూన్‌లో సహోదరి నెల్సన్ మరియు నేను సంఘము యొక్క యువతతో మాట్లాడుట మీకు గుర్తుందా. తెరకు రెండువైపులా ఉన్న ఇశ్రాయేలీయులను సమకూర్చుటలో సహాయపడుటకు ప్రభువు యొక్క యువత గుంపులో చేరమని వారిని మేము ఆహ్వానించాము. ఈ సమకూర్చుట "మిక్కిలి గొప్ప సవాలుతో కూడినది, *గొప్ప* హేతువు గలది, మరియు నేడు భూమిపైన *మిక్కిలి గొప్ప* కార్యము"![1]

ఈ హేతువుకు స్త్రీలు ఎక్కువగా అవసరము, ఎందుకంటే స్త్రీలు భవిష్యత్తును ప్రభావితం చేస్తారు. కాబట్టి నేటి రాత్రి, సంఘము యొక్క స్త్రీలైన మీకు చెదిరిపోయిన ఇశ్రాయేలీయులను సమకూర్చుటలో సహాయము చేయుట ద్వారా భవిష్యత్తును ప్రభావితం చేయమని నేను ప్రవచనాత్మక మనవి చేస్తున్నాను.

మీరెక్కడ ప్రారంభించగలరు?

నేను *నాలుగు ఆహ్వానాలు* ఇస్తున్నాను:

మొదట, మీ మనస్సులోకి ప్రతికూలమైన, మరియు అపవిత్రమైన ఆలోచనలు కలిగించు సోషల్ మీడియా మరియు మరేఇతర మీడియా నుండి పది దినముల ఉపవాసములో పాల్గొనమని నేను మిమ్మును ఆహ్వానిస్తున్నాను. మీ ఉపవాస సమయములో ఏ ప్రభావాలను మీరు తొలగించాలో తెలుసుకొనుటకు ప్రార్థించండి. ఈ 10 దినాల ఉపవాసము యొక్క ప్రభావము మిమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేయవచ్చు. మీ అత్మను గాయపరుస్తున్న లోకపు ధోరణులనుండి విరామము తీసుకొన్న తరువాత మీరేమి గమనించారు? ఇప్పుడు మీ సమయాన్ని, మీ శక్తిని ఎక్కడ వెచ్చించాలి అనేదానిలో ఏదైనా మార్పు వచ్చిందా? మీ ప్రాధాన్యతలలో ఏవైనా----కేవలము కొంచెమైనా మారాయా? మీకు కలుగు ప్రతి భావాన్ని వ్రాసి, అనుసరించమని నేను మిమ్మల్ని ప్రేరేపిస్తున్నాను.

రెండవది, ఇప్పటినుండి ఈ సంవత్సరాంతము వరకు మోర్మన్ గ్రంథమును చదవమని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. మీ జీవితమును నిర్వహించుకొనుటకు మీరు చేయు సమస్తముతో ఇది అసాధ్యమైనదిగా కనిపించవచ్చును, ఈ ఆహ్వానాన్ని మీ హృదయము యొక్క పూర్ణ ఉద్దేశముతో అంగీకరించిన యెడల, దానిని సాధించుటకు ఒక మార్గాన్ని కనుగొనుటకు ప్రభువు మీకు సహాయము చేయును. మరియు, మీరు ప్రార్థనా పూర్వకముగా అధ్యయనము చేసినప్పుడు, పరలోకములు మీ కొరకు తెరువబడునని నేను వాగ్దానము చేయుచున్నాను. హెచ్చింపబడిన ప్రేరేపణతో, బయల్పాటుతో ప్రభువు మిమ్మల్ని దీవించును.

మీరు చదివినప్పుడు, రక్షకుని గురించి తెలియజేయు లేదా సూచించు ప్రతీ వచనమును గుర్తించమని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను. తరువాత, మీ కుటుంబాలు, స్నేహితులతో క్రీస్తును గూర్చి మాట్లాడుటకు, క్రీస్తుయందు ఆనందించుటకు, క్రీస్తును గూర్చి ప్రకటించుటకు ఉద్దేశ్యపూర్వకముగా ఉండండి.[2] ఈ విధానము వలన మీరును, వారును రక్షకునికి దగ్గరౌతారు. మార్పులు, అద్భుతకార్యములు కూడా సంభవించుట ప్రారంభమవుతాయి.

ఈ ఉదయము క్రొత్త ఆదివారపు ప్రణాళిక మరియు కుటుంబ-కేంద్రిత, సంఘ-సహకార పాఠ్యప్రణాళిక గురించి ప్రకటన చేయబడింది. నా ప్రియమైన సహోదరీలారా, ఈ క్రొత్తదైన, సమతుల్యమైన, మరియు సమన్వయపరచబడిన సువార్త-బోధన ప్రయత్నము సఫలమగుటలో మీరు ముఖ్యమైనవారు. లేఖనముల నుండి మీరు నేర్చుకొనుచున్న దానిని మీరు ప్రేమించేవారికి బోధించండి. వారు పాపము చేసినప్పుడు రక్షకుని యొక్క స్వస్థపరచు, శుద్ధి చేయు శక్తిపై వైపు ఏవిధంగా ఆధారపడాలో వారికి బోధించండి. వారి జీవితాలలో ప్రతి దినము ఆయన బలపరచు శక్తిని ఒక ఆధారముగా ఎలా ఉపయోగించాలో వారికి బోధించండి.

మూడవది, క్రమముగా దేవాలయమునకు హాజరగు మాదిరిని ఏర్పరచండి. దీనికి మీ జీవితంలో కాస్త ఎక్కువ త్యాగము అవసరము కావచ్చు. ఆయన దేవాలయములో ఎక్కువ సక్రమమైన సమయము గడుపుట ఆయన దేవాలయములో మీరు దీవించబడియున్న యాజకత్వపు శక్తిని ఏవిధంగా వినియోగించుకోవాలో ప్రభువు మీకు బోధించుటకు అనుమతించును. దేవాలయానికి దగ్గరలో నివసించనివారు, దేవాలయాల గురించి లేఖనాలలోను, సజీవులైన ప్రవక్తల మాటలలోను ప్రార్థనాపూర్వకముగా అధ్యయనము చేయాలని నేను మిమ్మును ఆహ్వానిస్తున్నాను. ఇంతకు ముందెన్నడు లేనివిధంగా దేవాలయాల గురించి ఎక్కువగా తెలుసుకొనుటకు, ఎక్కువగా అర్థము చేసుకొనుటకు, ఎక్కువగా అనుభూతి చెందుటకు కోరుము.

గత జూన్‌లో మన ప్రపంచవ్యాప్త యువత ఆరాధనలో, ఒక యువకుడు తన తల్లిదండ్రులు స్మార్ట్ ఫోనుకు బదులుగా, సాధారణమైన ఫోను ఇచ్చినప్పుడు మారిన అతడి జీవితము గురించి నేను మాట్లాడాను. ఈ యువకుని తల్లి నిర్భయముగల, విశ్వాసురాలైన స్త్రీ. తన కుమారుడు చేస్తున్న దారితప్పే ఎంపికలు అతడిని మిషను సేవ చెయ్యకుండా ఆపివేయగలవని ఆమె చూసింది. తన కుమారునికి

ఏవిధంగా సహాయపడాలో తెలుసుకొనుటకు ఆమె దేవాలయములో ప్రార్థన చేసింది. తరువాత ఆమె ప్రతీ మనోభావాన్ని అనుసరించింది.

ఆమె ఇలా చెప్పింది: "నిర్ధిష్టమైన విషయాలను పట్టుకొనుటకు నిర్దిష్టమైన సమయాలలో అతడి స్మార్ట్ ఫోన్‌ను పరిశీలించమని ఆత్మ నన్ను నడిపిస్తున్నట్లుగా నేను భావించాను. ఈ స్మార్ట్ ఫోన్‌లను ఎలా ఉపయోగించాలో నాకు తెలియదు, కాని నేను ఎన్నడూ ఉపయోగించని సోషల్ మీడియా అన్నింటి ద్వారా ఆత్మ నన్ను నడిపించింది! తమ పిల్లలను కాపాడుటకు నడిపింపును కోరుచున్న తల్లిదండ్రులకు ఆత్మ సహాయము చేయునని నాకు తెలియును. [మొదట] నా కుమారుడు నా పైన ఆగ్రహము చెందాడు. . . . కాని కేవలం మూడు రోజుల తరువాత, అతడు నాకు కృతజ్ఞతలు తెలిపెను! అతడు వ్యత్యాసమును చూడగలిగెను."

ఆమె కుమారుని ప్రవర్తన, వైఖరులు నాటకీయముగా మారాయి. అతడు ఇంటిలో మరింత సహాయకరముగా మారాడు, ఎక్కువ చిరునవ్వు చిందించాడు, సంఘములో ఎక్కువ ఆసక్తిని చూపాడు. దేవాలయపు బాప్తీస్మములలో కొంతకాలము సేవ చేయుటకు అతడు ఇష్టపడెను మరియు తన మిషను కొరకు సిద్ధపడుచున్నాడు.

నా నాల్గవ ఆహ్వానము, ఉపశమన సమాజములో పూర్తిగా పాల్గొను వయస్సు గల మీకు ఇస్తున్నాను. ప్రస్తుత ఉపశమన సమాజ ఉద్దేశ వ్యాఖ్యానమును చదవమని నేను బలంగా ప్రోత్సహిస్తున్నాను. అది ప్రేరేపించును. అది మీ స్వంత జీవితములో మీ స్వంత ఉద్దేశ వ్యాఖ్యానమును పెంపొందించుటకు మిమ్ములను నడిపించవచ్చు. సుమారు 20 సంవత్సరాల క్రితం ప్రచురించబడిన ఉపశమన సమాజ ప్రకటనలో గల సత్యాలను అనుభవించమని కూడా మిమ్ములను నేను కోరుచున్నాను.[3] ఫ్రేము కట్టించబడిన ఈ ప్రకటన ప్రథమ అధ్యక్షత్వము యొక్క కార్యాలయపు గోడపైన వ్రేలాడుతూ ఉంటుంది. దానిని చదివిన ప్రతీసారి నేను ఆనందంతో పులకరిస్తాను. అది మీరెవరో మరియు చెదిరిపోయిన ఇశ్రాయేలీయులను సమకూర్చుటలో సహాయము చేయుటకు మీ పాత్రను నెరవేర్చుచుండగా ఈ నిర్ధిష్టమైన సమయములో మీలో ఎవరు ప్రభువుకు అవసరమో వర్ణిస్తుంది.

నా ప్రియమైన సహోదరీలారా, మీరు మాకు కావాలి! "మీ బలము, మీ పరివర్తన, మీ దృఢవిశ్వాసము, నడిపించుటకు మీ సామర్థ్యము, మీ జ్ఞానము, మీ స్వరాలు" మాకు కావాలి.[4] మీరు లేకుండా ఇశ్రాయేలీయులను మేము ఏమాత్రము సమకూర్చలేము.

నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మరియు ఈ ఆవశ్యకమైన, జరూరైన కార్యములో సహాయము చేస్తున్నప్పుడు లోకమును విడిచిపెట్టుటకు కావలసిన సామర్థ్యముతో ఇప్పుడు మిమ్మల్ని దీవిస్తున్నాను. కలిసి మనము ఆయన ప్రియమైన కుమారుని రెండవ రాకడ కొరకు ఈ లోకాన్ని సిద్ధపరచుటకు మన పరలోక తండ్రి మనం ఏమి చెయ్యాలని కోరుచున్నారో సమస్తమును చేయగలము.

యేసే క్రీస్తు. ఇది ఆయన సంఘము. దీని గురించి నేను యేసు క్రీస్తు నామములో సాక్ష్యమిస్తున్నాను, ఆమేన్.


**వివరణలు**

1. Russell M. Nelson, "Hope of Israel" (worldwide youth devotional, June 3, 2018), HopeofIsrael.lds.org.
2. 2 నీఫై 25:26 చూడండి.
3. ఉపశమన సమాజ ఉద్దేశము వ్యాఖ్యానము కొరకు, Mary Ellen Smoot, "Rejoice, Daughters of Zion," *Liahona,* Jan. 2000, 111–14.చూడుము.
4. Russell M. Nelson, "A Plea to My Sisters," *Liahona,* Nov. 2015, 96; emphasis added.

# సంఘము యొక్క సరియైన పేరు

**అధ్యక్షులు రస్సెల్ ఎమ్. నెల్సన్ చేత**

ఇది ఆయన శక్తితో నిండిన ఆయన సంఘము కనుక, ఆయన నామము చేత సంఘము పిలవబడాలని యేసు క్రీస్తు మనల్ని నడిపిస్తున్నారు.



నా ప్రియమైన సహోదరీ సహోదరులారా, ఈ సుందరమైన సబ్బాతు దినమున, ప్రభువు నుండి పొందిన మన అనేక దీవెనల కోసం మనం కలసి ఉత్సహించెదం. యేసుక్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సువార్తను గూర్చి మీరు కలిగియున్న సాక్ష్యాల కొరకు, ఆయన నిబంధన మార్గంలో నిలుచుటకు లేదా తిరిగి వచ్చుటకు మీరు చేసే త్యాగాలకు, ఆయన సంఘంలో మీ అంకితమైన సేవలకు మేము చాలా కృతజ్ఞులము.

ఈరోజు నేను గొప్ప ప్రాముఖ్యత కలిగిన ఒక విషయాన్ని గూర్చి చర్చించాలని ఒత్తిడి చేయబడ్డాను. కొన్ని వారాల క్రితం, సంఘం యొక్క పేరు యొక్క క్రమాన్ని సరిచేసే వివరణను నేను విడుదల చేసాను.[1] దానిని నేను ఎందుకు చేసానంటే ప్రభువు యేసుక్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘమైన ఆయన సంఘానికి ఆయన ఇచ్చిన పేరు యొక్క ప్రాముఖ్యతను నాకు తెలియజేసారు.[2]

మీరు భావించినట్లే, ఈ వివరణకు, సవరించబడిన శైలికి[3] అనుకూలమైన మరియు ప్రతికూలమైన మిశ్రితమైన ప్రతిస్పందనలు వచ్చాయి. అనేకమంది సభ్యులు వారి వ్యక్తిగత బ్లాగులలో, సాంఘిక ప్రసారమాధ్యమ పేజీలలో వెంటనే సంఘం పేరును సరిచేసారు. మిగిలిన వారు లోకంలో జరుగుతున్న వాటన్నిటిలో, "అంత ప్రాముఖ్యమైనది కాని" దానిని గూర్చి ఉద్ఘాటించడం అవసరం ఏముందని ఆశ్చర్యపడ్డారు. కొందరు ఇది జరగదని, అలాంటప్పుడు ప్రయత్నించడం ఎందుకు? అన్నారు. ఈ విషయం గురించి ఇంత లోతుగా ఎందుకు శ్రద్ధ తీసుకుంటున్నామో నన్ను వివరించనివ్వండి. కానీ ఈ ప్రయత్నము క్రింది వాటిలో దేనిని చేయదో నన్ను మొదట వివరించనివ్వండి:

- ఇది ఒక పేరు మార్పిడి కాదు.
- ఇది ఒక క్రొత్త ముద్ర కాదు.
- ఇది ఒక వన్నె తెచ్చే ప్రక్రియ కాదు.
- ఇది చపలత్వముతో చేసినది కాదు.
- మరియు ఇది ప్రాముఖ్యమైనది కానిది కాదు.

బదులుగా, ఇది ఒక దిద్దుబాటు. ఇది ప్రభువు యొక్క ఆజ్ఞ. జోసెఫ్ స్మిత్ తన ద్వారా పునఃస్థాపించబడిన సంఘానికి పేరు పెట్టలేదు; అలాగే మోర్మన్ పేరు పెట్టలేదు. రక్షకుడే స్వయంగా, "కడవరి దినాలలో నా సంఘం యేసుక్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘం అని పిలువబడుతుంది, అని చెప్పారు."[4]

దానికన్నా ముందు, క్రీశ 34 లో, పునరుత్థాన ప్రభువు సంఘ సభ్యులను అమెరికాలో దర్శించినప్పుడు ఇలాంటి సూచననే ఇచ్చారు. ఆ సమయమందు ఆయన చెప్పారు:

"మీరు సంఘమును నా నామమున పిలువవలెను....

"మరియు అది నా నామంతో పిలువబడని యెడల, అది నా సంఘమెట్లగును? ఏలయనగా ఒక సంఘం మోషే పేరుతో పిలువబడిన యెడల అప్పుడు అది మోషే యొక్క సంఘం అగును; లేక అది ఒక మనుష్యుని పేరుతో పిలువబడిన యెడల, అది ఒక మనుష్యుని యొక్క సంఘమగును; కానీ అది నా నామమున పిలువబడిన యెడల అది నా సంఘమగును" అని చెప్పారు.[5]

కాబట్టి, సంఘం పేరు మార్చబడదు. ఆయన సంఘం పేరు ఏమని ఉండాలో రక్షకుడే స్పష్టంగా చెప్పుచూ, "అలాగుననే నా సంఘం పిలువబడాలి" అను ప్రకటనతో ముగించినప్పుడు ఆయన గంభీరముగా ఉన్నారు. మనం మారుపేరులను ఉపయోగించడానికి అనుమతించినప్పుడు లేదా మనమే ఆ మారుపేరులను ప్రోత్సహించినప్పుడు, ఆయన ఆగ్రహిస్తారు.

పేరులో లేదా ఈ సందర్భములో మారుపేరులో ఏముంది? సంఘం యొక్క మారుపేరులైన "ఎల్‌డిఎస్ సంఘము," "మోర్మన్ సంఘము" లేదా "కడవరి దిన పరిశుద్ధుల సంఘం," చూస్తే ఆ పేర్లలో అతి ముఖ్యమైన విషయమేమిటంటే, రక్షకుని పేరు అందులో లేకపోవడం. ప్రభువు సంఘం నుండి ప్రభువు పేరును తీసివేయుట సాతాను యొక్క గొప్ప విజయం. మన రక్షకుని పేరును ఉపయోగించనప్పుడు, మనకు తెలియకుండానే యేసుక్రీస్తు మన కొరకు చేసిన సమస్తమును---ఆయన ప్రాయశ్చిత్తాన్ని కూడా తిరస్కరిస్తున్నాము.

ఆయన దృష్టితో దీనిని మనం చూచినప్పుడు: మర్త్యత్వమునకు ముందు జీవితంలో, ఆయన యెహోవా, పాతనిబంధన యొక్క దేవుడు. తన తండ్రి యొక్క దర్శకత్వంలో, ఆయన ఈ లోకం మరియు ఇతర లోకాల యొక్క సృష్టికర్త.[6] ఆయన తన తండ్రి చిత్తానికి తనను అప్పగించుకుని, దేవుని పిల్లలందరి కోసం వేరే ఎవరూ చేయలేని దానిని చేశారు! శరీరమందు తండ్రి యొక్క అద్వితీయ కుమారునిగా తన మహిమను వదిలి భూమిమీదకు వచ్చి, ఆయన క్రూరంగా ధిక్కరించబడి, అపహసించబడి, ఉమ్మివేయబడి, శిక్షించబడ్డారు. గెత్సమనే వనంలో, మన రక్షకుడు తనపై ప్రతీ నొప్పిని, ప్రతీ పాపమును, మీరు నేను, భూమిపై జన్మించిన, జన్మించబోయే ప్రతీ ఒక్కరి సమస్త వేదనను, బాధను తనపై తీసుకొనెను. మిక్కిలి బాధాకరమైన భారం యొక్క ఆ బరువు క్రింద, ఆయన ప్రతీ శ్వేద రంధ్రం నుండి రక్తాన్ని కార్చెను.[7] ఈ బాధంతా ఆయన కల్వరి సిలువపై క్రూరముగా సిలువ వేయబడినప్పుడు తీవ్రం చేయబడెను.

ఈ వేదనపూరితమైన అనుభవాలు, తరువాత ఆయన యొక్క పునఃరుత్థానం--- ఆయన అంతములేని ప్రాయశ్చిత్తం--- ద్వారా ఆయన అందరికీ అమర్త్యత్వాన్ని అనుగ్రహించి, మన పశ్చాత్తాపం అనే షరతుపై పాపం యొక్క పర్యవసనాల నుండి మనందరినీ విడుదల చేసారు.

రక్షకుని పునరుత్థానము, ఆయన అపోస్తలుల మరణం తర్వాత, లోకం శతాబ్దాలుగా అంధకారంలోనికి కృంగిపోయింది. అప్పుడు 1820 సంవత్సరములో, ప్రభువు సంఘం యొక్క పునఃస్థాపనకు తండ్రియైన దేవుడు మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు, ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్‌కు ప్రత్యక్షమయ్యారు.

ఆయన సమస్తమును సహించిన తర్వాత – మానవాళి కొరకు ఆయన చేయవలసిన సమస్తము చేసిన తర్వాత –మనం గ్రహించకుండా ప్రభువు యొక్క పునస్థాపించబడిన సంఘాన్ని వేరే పేర్లతో పిలుస్తున్నామని లోతైన విచారముతో నేను గ్రహించాను, వాటిలో ప్రతి ఒక్కటి యేసుక్రీస్తు పరిశుద్ధ నామాన్ని తీసివేస్తున్నాయి!

ప్రతీ ఆదివారం మనము సంస్కారాన్ని యోగ్యతగా తీసుకున్నప్పుడు, మన పరలోకతండ్రితో ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామాన్ని మనపై తీసుకొనుటకు విధేయులమైయున్నామని చేసిన వాగ్దానాన్ని క్రొత్తదిగా చేస్తున్నాము.[8] ఆయనను అనుసరించి, ఆయన ఆజ్ఞలను పాటించి, ఆయనను ఎల్లప్పుడు జ్ఞాపకం చేసుకుంటామని వాగ్దానం చేస్తాం.

మనం ఆయన సంఘం నుంచి ఆయన నామాన్ని తీసివేసినప్పుడు, మన జీవితాలలో నుండి అజాగ్రత్తగా ఆయనను కేంద్రస్థానంగా తీసివేస్తున్నాము.

రక్షకుని నామాన్ని మనపై తీసుకొనుట ఇతరులకు మన మాటలు క్రియలు ద్వారా యేసే క్రీస్తని-- ప్రకటించడాన్ని, సాక్షమివ్వడాన్ని కలిగియుంటుంది. మనలను "మోర్మన్స్" అని పిలిచే వారికి కోపం తెప్పిస్తామని భయపడుతూ, ఆయన కొరకు ఆయన సంఘం పిలువబడే పేరు కొరకు నిలబడలేక రక్షకుడిని కాపాడుటకు మనము విఫలమయ్యామా?

జనులుగా, వ్యక్తులుగా మనము యేసు క్రీస్తు ప్రాయశ్చిత్త శక్తిని పొందటానికి--మనలను స్వస్థపరచి, శుద్ధి చేయుటకు, బలపరచి, గొప్పచేయుటకు, చివరకు మనలను మహోన్నతులుగా చేయుటకు--- మనం స్పష్టంగా ఆయనే ఆ శక్తి యొక్క మూలాధారం అని గుర్తించాలి. ఆయన ప్రకటించిన పేరు చేత ఆయన సంఘాన్ని పిలుచుట ద్వారా మనం ప్రారంభించవచ్చు.

లోకంలో, చాలావరకు ప్రభువు యొక్క సంఘము "మోర్మన్ సంఘంగా" మరుగు చేయబడింది. కానీ ప్రభువు సంఘ సభ్యులుగా దాని శిరస్సు ఎవరో మనకు తెలుసు: అది యేసుక్రీస్తే. దురదృష్టవశాత్తూ, మోర్మన్ అనుపదాన్ని విన్న ప్రతీవారు మనం మోర్మన్‌ను ఆరాధిస్తాం అని భావిస్తారు. కానీ కాదు! మనం ఆ గొప్ప ప్రాచీన అమెరికా ప్రవక్తను సన్మానించి, గౌరవిస్తాం.[9] కానీ మనం మోర్మన్ యొక్క శిష్యులం కాదు. మనం ప్రభువు యొక్క శిష్యులం.

పునస్థాపించబడిన సంఘ ప్రారంభ దినాలలో, మోర్మన్ సంఘం, మోర్మన్స్[10] అను పదాలు తరచూ మారు పేర్లుగా---క్రూరమైన పదాలుగా, నిందించే పదాలుగా, ఈ కడవరి దినాలలో యేసుక్రీస్తు యొక్క సంఘాన్ని పునఃస్థాపించడంలో దేవుని యొక్క ప్రభావాన్ని దాచిపేయుటకు వాడబడేవి.[11]

సహోదరీ సహోదరులారా, అనేక లోకరీతి వాగ్వివాదాలు సంఘం యొక్క సరైన పేరును తిరిగి వాడడానికి వ్యతిరేకంగా జరుగుతున్నాయి. మనం నివసించే డిజిటల్ ప్రపంచంలో, సర్చ్ ఇంజన్ అనుకూలపరచుట వలన మనకు కావలసిన సమాచారం, సంఘం గురించిన సమాచారం కూడా తక్షణమే కనుగొనడానికి సహాయపడుతుంది. విమర్శకులు ఇప్పుడు దానిని సరిచేయడం అజ్ఞానం అంటారు. ఇతరులు మనం అందరికీ మోర్మన్స్ అని మోర్మన్ సంఘం అని విస్తారముగా తెలుసు కనుక మనము దానిని బాగా ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు.

ఈ చర్చ అంతా మనిషి చేసిన సంస్థ యొక్క ముద్రణ గురించి అయితే ఆ వాదనలు ప్రబలుతాయి. కానీ ఈ కీలకమైన విషయంలో, ఈ సంఘం ఎవరిదో ఆయనవైపు మనము చూసి, ప్రభువు మార్గాలు ఎన్నటికీ మనుష్యుని మార్గాలు కావని గుర్తించాలి. మనం సహనంగా ఉండి మన పాత్రను మనం సరిగ్గా పూర్తి చేసిన యెడల, ప్రభువు ఈ ముఖ్యమైన కార్యము గుండా మనల్ని నడిపిస్తారు. అన్నిటికిపైగా, ప్రభువు ఆయన చిత్తాన్ని చేయుటకు వెదకే వారికి, నీఫైకు సముద్రమును దాటుటకు ఓడను నిర్మించే కార్యాన్ని పూర్తిచేయుటకు ఆయన సహాయం చేసినట్లే వారికి సహాయము చేస్తారని మనము ఎరుగుదుము.[12]

మనం ఈ తప్పులను సరిచేసే మన ప్రయత్నాలలో మర్యాదపూర్వకంగా, సహనంగా ఉండాలని మనము కోరుతున్నాం. మన మనవికి బాధ్యతగల మీడియా సానుభూతితో స్పందిస్తుంది.

మునుపటి సర్వసభ్య సమావేశంలో, ఎల్డర్ బెంజనిన్ డి హోయోస్ అటువంటి ఒక సందర్భాన్ని గూర్చి మాట్లాడారు. ఆయన:

"కొన్నేళ్ల క్రితం మెక్సికోలోని ప్రజా వ్యవహారాల కార్యాలయంలో సేవ చేస్తున్నప్పుడు, [ఒక సహవాసి మరియు నేను] రేడియోలో మాట్లాడే కార్యక్రమానికి ఆహ్వానించబడ్డాం. . . [కార్యక్రమ దర్శకులలో ఒకరు], సంఘం ఇంత పెద్ద పేరును ఎందుకు కలిగియుందని మమ్మల్ని అడిగారు? . . .

"నా సహవాసి, నేను ఆ గొప్ప ప్రశ్నకు ఒకరినొకరం చూచి నవ్వి, సంఘం యొక్క పేరు మనిషిచేత ఎంపిక చేయబడలేదని వివరించుట ప్రారంభించాము. అది రక్షకునిచేత ఇవ్వబడింది. . . . కార్యక్రమ దర్శకుడు వెంటనే గౌరవంగా స్పందించాడు, 'అయితే మేము దానిని గొప్ప ఆనందంతో తిరిగి చెప్తాం.'" [13]

ఆ నివేదిక ఒక మాదిరిని ఇస్తుంది. ఒక్కొక్కటిగా, మన శ్రేష్టమైన వ్యక్తిగత ప్రయత్నాలు అనేక సంవత్సరాలుగా అల్లుకుపోయిన తప్పులను సరిచేయడానికి అవసరం.[14] మిగిలిన లోకం సరియైన పేరుతో పిలువబడాలన్న మన మార్గాన్ని అనుసరించవచ్చు లేక లేకపోవచ్చు. కానీ లోకం మొత్తం సంఘాన్ని, దాని సభ్యులను తప్పు పేర్లతో పిలిచినప్పుడు మనం కూడా విసిగిపోయి అలాగే పిలిస్తే అది మనకు కపటమైనది.

సవరించబడిన మన శైలి నిర్దేశం సహాయకరముగా ఉండును. అది వివరించును: "మొదటి ప్రస్తావనలో, ప్రాధాన్యత ఇవ్వబడిన సంఘం యొక్క పూర్తిపేరు: 'యేసుక్రీస్తు యొక్క కడవరిదిన పరిశుద్ధుల సంఘం.' ఎప్పుడైనా చిన్నదైన (రెండవది) అవసరమైనప్పుడు, 'సంఘం,' లేదా 'యేసుక్రీస్తు సంఘం' అని పిలుచుట ప్రోత్సహించబడింది. యేసుక్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సంఘం' అనునది కూడా సరియైనది, ప్రోత్సహించబడింది."[15]

ఎవరైనా, "నీవు ఒక మోర్మన్ వా' అని అడిగినప్పుడు,, "మీరు నన్ను యేసుక్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘ సభ్యుడివా అని అడుగుతున్నారా, అవును, నేనే!" అని మీరు సమాధానమివ్వవచ్చును. ఎవరైనా, "నీవు కడవరి దిన పరిశుద్ధుడివా?"[16] అని అడిగితే, "అవును, నేను. నేను యేసుక్రీస్తును నమ్ముతాను, ఆయన పునఃస్థాపించబడిన సంఘ సభ్యుడిని" అని మీరు స్పందించవచ్చు.

నా ప్రియమైన సహోదరీ సహోదరులారా, ప్రభువు సంఘం యొక్క సరైన పేరును పునరుద్ధరించుటకు మన శాయశక్తులా చేసినప్పుడు, ఈ సంఘం ఎవరిదో ఆయన మనమెన్నడు చూడని విధాలుగా కడవరి దిన పరిశుద్ధుల శిరస్సులపై[17] ఆయన శక్తిని, దీవెనలను క్రుమ్మరించునని నేను వాగ్దానం చేస్తున్నాను. యేసుక్రీస్తు యొక్క పునస్థాపించబడిన సువార్త దీవెనలను ప్రతీ దేశము, జాతి, బాష, ప్రజలకు తీసుకెళ్లుటకు ప్రభువు యొక్క రెండవ రాకడకు లోకమును సిద్ధపరచుటకు మనము దేవుని యొక్క జ్ఞానం, శక్తిని కలిగియుంటాము.

అయితే, పేరులో ఏముంది? ప్రభువు యొక్క సంఘం పేరు వద్దకు వచ్చినప్పుడు, సమాధానం ఏమిటంటే "సమస్తం!" యేసుక్రీస్తు సంఘాన్ని తన నామంలో పిలువమని మనల్ని నిర్దేశించారు, ఎందుకంటే ఇది ఆయన సంఘం, ఆయన శక్తితో నిండియున్నది.

దేవుడు నివసిస్తున్నాడని నేనెరుగుదును. యేసే క్రీస్తు. ఈరోజు ఆయన తన సంఘాన్ని నడిపిస్తున్నారు. దానిని నేను యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధ నామంలో సాక్ష్యమిస్తున్నాను, ఆమేన్.

**వివరణలు**

1."ఆయన తన సంఘము కొరకు బయల్పరచిన పేరు, యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క ప్రాముఖ్యతను ప్రభువు నాకు తెలియచేసారు. ఆయన చిత్తముతో మనల్నిమనం ఐక్యముగా చేసుకొనుటకు మన యెదుట కార్యమును కలిగియున్నాము. ఇటీవల సంవత్సరాలలో, వేర్వేరు సంఘ నాయకులు, విభాగములు ఆవిధంగా చేయుటకు అవసరమైన వాటిని ప్రారంభించారు. ఈ ముఖ్యమైన విషయము గురించి అదనపు సమాచారము రాబోయే నెలలలో లభ్యముగా చేయబడుతుంది" (Russell M. Nelson, in "The Name of the Church" [official statement, Aug. 16, 2018], mormonnewsroom.org).

2. సంఘము యొక్క ముందు అధ్యక్షులు అదేవిధమైన మనవులు చేసారు. ఉదాహరణకు, అధ్యక్షులు జార్జ్ అల్బార్ట్ స్మిత్ ఇలా చెప్పారు:

“మోర్మన్ సంఘమని దీనిని పిలుచుట ద్వారా ప్రభువుని అవమానించవద్దు.  ఆయన దానిని మోర్మన్ సంఘమని పిలవలేదు” (in Conference Report, Apr. 1948, 160).

3. See “Style Guide—The Name of the Church,” mormonnewsroom.org.

4. సిద్ధాంతం మరియు నిబంధనలు 115:4

5. 3 నీఫై 27:7–8

6. మోషే 1:33 చూడుము.

7. సిద్ధాంతం మరియు నిబంధనలు 19:18 చూడుము.

8. మొరోనై 4:3; సిద్ధాంతం మరియు నిబంధనలు 20:37, 77 చూడుము.

9. మోర్మన్ గ్రంధములో నలుగురు ప్రధాన రచయతలలో ఒకరు మోర్మన్, మిగిలిన వారు నీఫై, జేకబ్, మరియు మొరోనై.  అందరూ దాని ప్రేరేపించబడిన అనువాదకుడు ప్రవక్త జోసెఫ్ స్మిత్ వలే,  ప్రభువు యొక్క ప్రత్యక్ష సాక్షులు.

10. ఇవ్వబడిన ఎగతాళి పదముల మధ్య మోర్మనీయులు అనే మాట కూడా ఉన్నది ( సంఘ చరిత్ర 2:62–63, 126 చూడుము.

11. క్రొత్త నిబంధన కాలములందు మిగిలిన మారుపేర్లు ఉన్నట్లుగా కనబడినవి.  ఫెలిక్స్ ముందు అపోస్తులుడైన పౌలు యొక్క విచారణ కాలమందు పౌలు “నజరేయుల మత బేధమునకు నాయకుడు” (Acts 24:5) (Albert  “నజరేయులు,” మాటను ఉపయోగించుట గురించి, ఒక వ్యాఖ్యాత ఇలా వ్రాసాడు: “ఇది సాధారణంగా క్రైస్తవులకు తిరస్కార భావనతో ఇవ్వబడెను.  యేసు నజరేతు వాడు కనుక వారు ఆవిధంగా పిలవబడ్డారు” (Albert Barnes, Notes, Explanatory and Practical, on the Acts of the Apostles  [1937], 313).
అదేవిధంగా, మరొక వ్యాఖ్యాత వివరించాడు: “మన ప్రభువు ‘నజరేయుడని’ (మత్త. xxvi. 71), ఎగతాళి చేయబడ్డాడు, ఆవిధంగా యూదులు ఆయన శిష్యులను ‘నజరేయులు’ అని పిలిచారు.”  వారు క్రైస్తవులను వీరు అంగీకరించలేదు, మెస్సయా యొక్క శిష్యులు” (The Pulpit Commentary: The Acts of the Apostles, ed. H. D. M. Spence and Joseph S. Exell [1884], 2:231).
అదేవిధంగా, ఎల్డర్ నీల్ ఎ. మాక్సవెల్ గమనించారు: “లేఖనముల చరిత్ర అంతటా, వారిని తరిమివేయుటకు---వారిని నాశనము చేయుటకు బదులుగా వారికి ముద్ర వేయు పునరావృతమైన ప్రయత్నములను మనము చూస్తాము.  అయినప్పటికినీ, అత్యధికంగా, వారు కేవలము తమ సమకాలీనులు ద్వారా మరియు లౌకిక చరిత్ర ద్వారా, నిర్లక్ష్యము చేయబడ్డారు.  అన్నిటికి పైగా, ప్రాచీన క్రైస్తవులు కేవలము ‘నజరేయుల తెగ’ అని పిలవబడ్డారు.  (అపోస్తులుల కార్యములు 24:5.)”  Out of Obscurity,” *Ensign,* Nov. 1984, 10).

12. 1 నీఫై 18:1–2 చూడుము.

13. Benjamín De Hoyos, “Called to Be Saints,” *Liahona,*  May 2011, 106.

14. జనులు మనల్ని పిలిచి దానిపై మనకు నియత్రంణ లేనప్పటికినీ, మనల్ని మనం సూచించుటకు మనము పూర్తిగా నియంత్రించుకోగలము.  సంఘము యొక్క సరియైన పేరును దాని సభ్యులమైన మనము గౌరవించుటకు విఫలమైన యెడల ఇతరులు దానిని గౌరవించుటకు మనము ఎలా ఆశించగలము?

15. “Style Guide—The Name of the Church,” mormonnewsroom.org.

16. పరిశుద్ధుడు అనే పదము తరచుగా పరిశుద్ధ బైబిలులో ఉపయోగించబడింది.  ఉదాహరణకు ఎఫెసీయులకు, పౌలు యొక్క పత్రికలో, ప్రతీ అధ్యాయములో అతడు పరిశుద్ధుడు మాటను కనీసము ఒకసారైనా ఉపయోగించాడు.  ఒక పరిశుద్ధుడనగా యేసు క్రీస్తునందు విశ్వసించి, ఆయనను వెంబడించుటకు ప్రయాసపడువాడు.

17. సిద్ధాంతం మరియు నిబంధనలు 121:33 చూడుము.

© 2018 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నవి.  అమెరికాలో ముద్రించబడ్డాను.  ఆంగ్ల ఆమోదము: 6/17.  అనువాద ఆమోదము: 6/17.
*First Presidency Message, November 2018.*  ప్రథమ అధ్యక్షత్వ సందేశము యొక్క అనువాదము, 2018 నవంబరు. Telugu, 15054 421